క్లుప్తంగా

అనుమతులు లేని చైతన్య స్కూల్ మూసివేత

రాజమహేంద్రవరం రూరల్: ప్రభుత్వ అనుమతులు లేకుండా తరగతులు నిర్వహిస్తున్న బొమ్మూరులోని చైతన్య స్కూల్‌పై జిల్లా విద్యా శాఖాధికారులు కొరడా ఝుళిపించారు. బొమ్మూరులో ఈ విద్యాసంవత్సరం నుంచి చైతన్యస్కూల్ నూతన బ్రాంచిని ప్రారంభించింది. అయితే ప్రభుత్వం నుంచి అనుమతులు పొందలేదు. అయినప్పటికీ యథేచ్ఛగా తరగతులు నిర్వహిస్తున్నారు. ఇటీవల మండల విద్యా శాఖాధికారి తులసీదాస్ చైతన్యస్కూలులో తనిఖీలు నిర్వహించి జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.అబ్రహంకు నివేదికను అందించారు. దీంతో జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.అబ్రహం స్కూలుకు అనుమతులు లేకపోతే వెంటనే మూసివేయాలని నోటీసు జారీ చేశారు. అయినప్పటికీ డీఈవో నోటీసును లెక్కచేయకుండా తరగతులు నిర్వహించడంతో శుక్రవారం సాయంత్రం మండలవిద్యాశాఖాధికారి-1 ఏడి.తులసీదాస్ చైతన్యస్కూల్‌ను మూసివేసి తాళం వేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇక్కడ తరగతులు నిర్వహించేందుకు వీలులేదని ఆదేశించినట్టు ఎంఈఓ తెలిపారు. సీఆర్‌పీ చినబాబు పాల్గొన్నారు.

ఎస్‌కేవీటీకి కలర్ ప్రింటర్ బహూకరణ

కంబాలచెరువు: జేసీఐ రాజమండ్రి చాంపియన్స్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌కేవీటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు శుక్రవారం కలర్ ప్రింటర్‌ను బహూకరించారు. జేసీఐ రాజమండ్రి చాంపియన్ అధ్యక్షురాలు దీప ఉప్పలూరి, క్రియాశీలక సభ్యులు మధుబాబు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సుబ్రహ్మణ్యంకు కలర్ ప్రింటర్‌ను అందజేశారు. కార్యక్రమంలో జేసీఐ సభ్యులు రవికుమార్, సత్యనారాయణ మూర్తి, ఉపాధ్యాయులు వరహగిరి కృష్ణమోహన్, పుప్పాల బాపిరాజు, నరసింహారావు, మూర్తి పాల్గొన్నారు.

నూతన పింఛన్ల పంపిణీ



కొత్త పింఛన్లు అందజేస్తున్న సచివాలయం-2 కన్వీనర్లు

ధవళేశ్వరం: ధవళేశ్వరం సచివాయలం-2 పరిధిలో నూతన్ పింఛన్‌దారులకు సచివాలయ కన్వీనర్లు తలారి వరప్రసాద్, పేర్ల దుర్గాప్రసాద్ ఎన్వీ శేఖర్, చాటకాల చంటి లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పింఛన్‌దారులు ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామని పింఛన్ దారులు పేర్కొన్నారు. వలంటీర్లు శ్రీలత, దేవి, దివ్య, లక్ష్మి, పురుషోత్తం, బాబి, యువలక్ష్మి, జగదీశ్వరి, స్థానిక నాయకులు మైలపల్లి వెంకటేష్, విప్పర్తికుమార్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీకి కడియం విద్యార్థి



వాసుదేవ్, అతని తల్లిని సత్కరిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

కడియం: అనంతపురం జిల్లాలో గత నెల 30వ తేదీన రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ అసోసియేషన్ అండర్-13 పోటీల్లో కడియం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి వాసుదేవ్ రాణించి జాతీయ స్థాయి ఫుట్‌బాల్ మ్యాచ్‌కు ఎంపికయ్యాడు. చెల్లపిల్ల వెంకట శాస్త్రి ఫుట్‌బాల్ అసోసియేషన్ కోచ్‌లు వల్లి అనిల్‌కుమార్, ఆర్.శ్రీనివాస్, జి.శివ శిక్షణ ఇచ్చారు. తూర్పుగోదావరి జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్, జోనల్ కోఆర్డినేటర్ నీలాద్రి, ఎన్.ఐ.ఎస్. కోచ్ ప్రభుకుమార్ విద్యార్థులకు సహకరించారు. ఈ సందర్భంగా కడియం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన జాతీయ స్థాయికి ఎంపికైన వాసుదేవ్, అతని తల్లి పోశమ్మలను ఉపాధ్యాయులు సత్కరించారు. స్టాఫ్ కార్యదర్శి జి.సత్యనారాయణ పి.డి.డేవిడ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సిగ్నల్స్ పునరుద్ధరించండి

రాజమహేంద్రవరం సిటీ: ట్రాఫిక్ నియంత్రణకు నగరంలోని ట్రాఫిక్ సిగ్నల్స్ అన్ని తనిఖీ చేసి అవి సక్రమంగా పనిచేసేలా చూడాలని ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళికా విభాగం, ట్రాఫిక్ పోలీస్ అధికారులను కమిషనర్ దినేష్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ట్రాఫిక్ సిగ్నల్స్ స్థితిగతులను సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళికా విభాగం ట్రాఫిక్ పోలీస్ విభాగం కలిసి సర్వే చేయాలన్నారు. ఎన్ని ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేస్తున్నాయి, ఎన్నింటికి రిపేర్లు అవసరమో నివేదిక తయారు చేయాలని సూచించారు. ట్రావెల్ బస్సులు నగరం వెలుపల తమ పికప్ పాయింట్లు ఏర్పాటు చేసుకోవాలని ఏజెన్సీలకు తెలియచేయాలన్నారు. సూపరింటెండెంట్ ఇంజినీర్ జి.పాండురంగారావు, సిటీ ప్లానర్ జీవీఎస్ఎన్ మూర్తి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఎ.వినూత్న, అర్బన్ తహసీల్దారు సుస్వాగతం, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శేషగిరిరావు, అసిస్టెంట్ సిటీప్లానరు వరహాలబాబు పాల్గొన్నారు.

గంజాయిపై ఉక్కుపాదం

- ధవళేశ్వరం పోలీసుల కఠిన చర్యలు
- ఆరు నెలల్లో 21 మందిపై కేసులు



ధవళేశ్వరం పోలీస్ స్టేషన్

ధవళేశ్వరం: అడ్డూ అదుపు లేకుండా.. గం'జాయ్' మత్తులో తూగుతున్న యువతపై పోలీసు యంత్రాంగం ఉక్కుపాదం మోపుతోంది. చెడు మార్గంలో పయనిస్తున్న యువతను గాడిలో పెట్టేందుకు ధవళేశ్వరం పోలీసులు చర్యలు చేపడుతున్నారు. తప్పుడు మార్గంలో వెళ్తున్న అనేక మంది యువకులకు కౌన్సెలింగ్ ఇస్తూ వారిలో సత్ప్రవర్తన వచ్చేలా కృషి చేస్తున్నారు. అయినా గంజాయి సరఫరా, విక్రయాల్లో పాల్గొంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. గడిచిన ఆరు నెలల్లో పలువురిని గంజాయితో పట్టుకొని కటకటాల వెనక్కి పంపారు. ఇటీవల కాలంలో గంజాయి వినియోగం గ్రామంలో క్రమేపి తగ్గింది. దరిమిలా శాంతి భద్రతలు నెలకొంటున్నాయి.

కదలికలపై ప్రత్యేక నిఘా

ధవళేశ్వరంలో గంజాయి రవాణా, విక్రయాలు సాగిస్తున్న వ్యక్తుల కదలికలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. సీఐ కె.మంగాదేవి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు వీరి కదలికలను పసిగట్టి పలువురిని గంజాయితో పట్టుకుని కటకటాల పాల్జేశారు. ఈ గంజాయి వినియోగిస్తున్న వారిలో అధిక శాతం మైనర్లు ఉండడంతో పోలీసులకు సైతం ఒకానొక దశలో గంజాయి విక్రయాలు అదుపు చేయడం సవాలుగా మారింది. ఈ గంజాయి వినియోగిస్తున్న వారికి కౌన్సెలింగ్ కోసం డ్రగ్ డీ ఎడిక్షన్ సెంటర్‌లకు పంపుతూ వారిలో సత్ప్రవర్తన వచ్చేలా కృషి చేశారు. అదే విధంగా తల్లిదండ్రులను పిలిచి కౌన్సెలింగ్ సైతం ఇచ్చారు. దీంతో రెండు నెలలుగా గ్రామంలో సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయి. ప్రశాంతమైన ధవళేశ్వరంలో ఈ గంజాయి కల్చర్ ఒకానొక దశలో గ్రామస్తులను సైతం తీవ్ర భయాందోళనకు గురి చేసింది. ఇప్పుడిప్పుడే గ్రామంలో సాధారణ పరిస్థితులు నెలకొనడంతో ప్రజలు పోలీసుల సేవలను ప్రశంసిస్తున్నారు. అయితే గ్రామంలో పూర్తి స్థాయిలో గంజాయి కల్చర్‌ను తరిమికొట్టాలని కోరుతున్నారు.

21 మంది అరెస్ట్

గడిచిన ఆరు నెలల కాలంలో గ్రామంలో 137 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 21 మందిని అదుపులోకి తీసుకున్నారు. నలుగురిపై పీడీ యాక్ట్ పెట్టారు. అనుమానితుల కదలికలపై నిఘా ఉంచామని ధవళేశ్వరం ఎస్సై ఎం.కేశవరావు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు గంజాయి విక్రయం, వినియోగించే వారి కదలికలపై నిఘా ఉంచి వారిపై చర్యలు తీసుకున్నామన్నారు.

తీరు మారకుంటే ఉపేక్షించం



గంజాయి విక్రయం, వినియోగించే వ్యక్తుల తీరు మార్చుకోకుంటే ఉపేక్షించేది లేదు. అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే పలువురిపై కేసులు నమోదు చేశాం. వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాం. చుట్టుపక్కల ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే గ్రామస్తులు 94407 96586 నంబర్‌కు సమాచారం అందించాలి. సమాచారం అందించే వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతాం.

–కె.మంగాదేవి, సీఐ, ధవళేశ్వరం

ఐపీపీబీ సేవలను వినియోగించుకోవాలి

రాజమహేంద్రవరం సిటీ: బ్యాంకింగ్ సేవలను ప్రజలకు చేరువ చేయటానికి ఏర్పాటు చేసిన ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ (ఐపీపీబీ) సేవలను సద్వినియోగం చేసుకోవాలని రాజమహేంద్రవరం తపాలా డివిజన్ సూపరింటెండెంట్ కోమల్‌కుమార్ తెలిపారు. ఐపీపీబీ సేవలను ప్రారంభించి శుక్రవారానికి ఐదు సంవత్సరాలు పూర్తి అయ్యాయన్నారు. ప్రధాన తపాలా కార్యాలయ ఆవరణలో ఉన్న ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ శాఖలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డోర్ స్టెప్ బ్యాంకింగ్‌తో ప్రజల ఇంటి వద్దనే సేవలు అందిస్తున్నామన్నారు. ఆధార్‌కి మొబైల్ అనుసంధానం, పెన్షనర్లకు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వడం వంటి సేవలు చేస్తున్నామన్నారు. రూ.399 అతి తక్కువ ప్రీమియంతో రూ.10 లక్షల ప్రమాద బీమాను అందిస్తున్నామని తెలిపారు. బ్రాంచ్ సీనియర్ మేనేజర్ రాజేంద్రనాయుడు మాట్లాడుతూ ఏ బ్యాంక్ అకౌంట్ నుంచైనా ఐపీపీబీ ద్వారా నగదు తీసుకునే అవకాశం ఉందన్నారు. తపాలా డివిజన్‌లోని సుమారు 330 కార్యాలయాల ద్వారా ఐపీపీబీ సేవలను అందిస్తున్నామన్నారు. సహాయ సూపరింటెండెంట్ శ్రీధరమ్, పోస్ట్ మాస్టర్ సుబ్బారెడ్డి, బజాజ్ ఇన్సూరెన్స్ రీజనల్ మేనేజర్ కె.నరేష్ పాల్గొన్నారు.

పోలవరం ప్రాజెక్టుకు నిధుల సమస్య లేదు

ఎంపీ భరత్‌కు కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ సమాధానం



ఎంపీ భరత్‌రామ్

రాజమహేంద్రవరం రూరల్: పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి నిధుల విషయంలో ఎటువంటి లోటూ లేదని, ఇప్పటికే పూర్తి చెల్లింపులు చేసినట్టు కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ స్పష్టం చేశారు. ఆగస్టు 3న లోక్‌సభలో రూల్ 377 కింద వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ చీఫ్, రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్‌రామ్ లేవనెత్తిన ప్రాజెక్టు అంశంపై కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ వివరణ ఇచ్చారు. ఈ మేరకు శుక్రవారం ఎంపీ భరత్‌కు లిఖిత పూర్వక సమాధానాన్ని ఇచ్చారు. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 ప్రకారం పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు (పీఐపీ) జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన విషయాన్ని ఎంపీ భరత్‌కు ఈ సందర్భంగా కేంద్ర మంత్రి గుర్తు చేశారు. 2016, సెప్టెంబర్ 30 ప్రకారం భారత ప్రభుత్వం 2014, ఏప్రిల్1 నుంచి పీఐపీ బ్యాలెన్స్, ఇరిగేషన్ కాంపోనెంట్‌పై ఖర్చును తిరిగి చెల్లిస్తోందన్నారు. పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ), సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) నుంచి ధ్రువీకరించబడిన బిల్లులు, సిఫార్సులు అందిన తర్వాత చెల్లిస్తోందని తెలిపారు. ఇప్పటి వరకూ పీఐపీ కోసం కేంద్ర ప్రభుత్వం ఏపీ రాష్ట్ర ప్రభుత్వానికి రూ.14,969.36 కోట్లు చెల్లించిందని కేంద్ర మంత్రి తెలిపారు. 41.15 మీటర్ల వరకు నీటిని నింపడానికి పీఐపీ బ్యాలెన్స్ వర్క్‌ను పూర్తి చేయడానికి, అదనపు నిధులకు ఎటువంటి అభ్యంతరం లేదని మంత్రిత్వ శాఖ తెలిపిందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ఆ లేఖలో తెలియజేశారు. తాత్కాలిక విడుదల కోసం ఏపీ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలు, సవరించాల్సిన అంచనా వ్యయం, మిగిలిన పనుల కోసం రూ.17,144.06 కోట్ల ఇవ్వడం పరిశీలనలో ఉన్నాయని, మంత్రిత్వ శాఖ అవసరమైన చర్య తీసుకుంటుందని షెకావత్ తెలిపారు.

ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం

- వైఎస్సార్ సీపీ రూరల్ కో ఆర్డినేటర్ చందన
- కాతేరులో గడపగడపకూ మన ప్రభుత్వం



కాతేరులో సంక్షేమ పథకాలను వివరిస్తున్న నాగేశ్వర్

రాజమహేంద్రవరం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పరిపాలన సాగిస్తున్నారని ఏపీ గ్రీనింగ్‌అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ సీపీ రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అన్నారు. శుక్రవారం కాతేరు గ్రామసచివాలయం-2 పరిధిలో ఆయన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. చందన నాగేశ్వర్ వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లతో కలిసి ఇంటింటికి వెళ్లి నాలుగేళ్లపాలనలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా చందన నాగేశ్వర్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో 98శాతం అమలు చేశారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కులమతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారని చెప్పారు. గ్రామ సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చి ప్రజల ముంగిటకే అన్ని రకాల సేవలను అందిస్తున్నారన్నారు. గ్రామంలో ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు. డ్రైనేజీ నిర్మాణాలను త్వరితగతిన చేపడతామనిని స్థానికులకు చందన హామీ ఇచ్చారు. చందన నాగేశ్వర్ పలువురు లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. సచివాలయ కన్వీనర్లు కొత్తపల్లి నాగేశ్వర్, పెనుమాక సునీల్, మాజీ సర్పంచ్ ఆచంట సుబ్బారాయుడు, సొసైటీ అధ్యక్షుడు ఆచంట కళ్యాణ్, పార్టీ నాయకులు యెజ్జు వాసు, డాక్టర్ చిరంజీవి, మానుకొండ వెంకటరావు, మద్దా దుర్గారావు, నక్క ధనరాజ్, చీకట్ల రంజిత్, సూర్యారావు, దిలీప్, వెంకటేష్, ఆనంద్, డి.వి.రాజు, కె.రాజు, కె.నాని, కిరణ్, దేవమాత, రాజేశ్వరి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించిన జగన్

వైఎస్సార్ సీపీ సిటీ కోఆర్డినేటర్ శ్రీనివాస్

రాజమహేంద్రవరం సిటీ: అర్హులైన వారికి జగనన్న సురక్ష ద్వారా ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసి తద్వారా ప్రజలు సంక్షేమ పథకాల లబ్ధిపొందే విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విశేష కృషి చేశారని వైఎస్సార్ సీపీ సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరిా శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం నెరవేర్చింది జగన్ అన్నారు. 14 ఏళ్ల పాలనలో టీడీపీ స్వార్థంతో పాలించిందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్లలో అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పని చేశారన్నారు. జగన్ పాలనలో నగరం రూపురేఖలు మారిపోయాయన్నారు. డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని వాటిని త్వరలో పరిష్కరిస్తామని చెప్పారు. పార్టీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గూడూరి శ్రీనివాస్ పోటీ చేస్తారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా వస్త్రదానం, అన్నదానం వంటి పలు సేవాకార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. సుమారు 712 కొత్త పెన్షన్లను శ్రీ వేంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో అందజేస్తామన్నారు. 5 కిలోమీటర్ల మేర కొత్త రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామన్నారు. త్వరలో నాలుగు ఫ్లై ఓవర్లు నిర్మిస్తున్నామన్నారు. కంబాల చెరువుకు సమాంతర రిజర్వాయర్ నిర్మాణం జరుగుతుందని త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. ఒక వారంలో నగరంలో నాలుగు ఆహా క్యాంటీన్లు ప్రారంభమవుతాయని, ఇవి డ్వాక్రా మహిళల సారథ్యంలో నడుస్తాయని చెప్పారు. ఏపీఐడీసీ రాష్ట్ర డైరెక్టర్ కానుబోయిన సాగర్, మార్తి లక్ష్మి, పార్టీ నాయకులు బర్రే కొండబాబు, ఇన్నమూరి దీపు పాల్గొన్నారు.

ఎక్కడికక్కడే సమస్యల పరిష్కారం

వైఎస్సార్ సీపీ సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్



ఓ వృద్ధురాలి యోగక్షేమాలు తెలుసుకుంటున్న డాక్టర్ శ్రీనివాస్

రాజమహేంద్రవరం సిటీ: ప్రజలు ఏ విధమైన ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో గడపగడపకూ మన ప్రభుత్వం నిర్వహించి క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు వైఎస్సార్ సీపీ సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక 39వ డివిజన్‌లోని వైఎస్సార్ సీపీ డివిజన్ ఇన్‌చార్జి లంక ప్రసాద్, వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం ఐదు జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ నీలి ఆనంద్, వైఎస్సార్ సీపీ స్థానిక యూత్ లీడర్ వినయ్ సంయుక్త ఆధ్వర్యంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారుల యోగక్షేమాలు తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీశారు. వెలుగుబందలో ఇళ్ల నిర్మాణానికి సంబంధించి సత్వరం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోఆర్డినేటర్ గూడూరి శ్రీనివాస్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ కానుబోయిన సాగర్, మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు, ఆర్యాపురం శ్రీ రమా సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ట్రస్ట్ కమిటీ డైరెక్టర్లు రఘుపాత్రుని సాయిబాబు, స్థానిక యువకులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఎల్‌ఐసీ పాత్ర అభినందనీయం

ఎస్‌ఈబీ ఏఎస్పీ సోమశేఖర్



మాట్లాడుతున్న ఎస్ఈబీ ఏఎస్పీ సోమశేఖర్. చిత్రంలో ఎల్ఐసీ సీనియర్ డివిజనల్ మేనేజర్ ప్రసాదరావు తదితరులు

రాజమహేంద్రవరం రూరల్: భారతదేశ నిర్మాణం, అభివృద్ధిలో 67 సంవత్సరాలుగా జీవిత బీమా సంస్థ భాగస్వామ్యం అభినందనీయమైనదని జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఏఎస్పీ పిట్టా సోమశేఖర్ అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక మోరంపూడి జీవిత బీమా సంస్థ(ఎల్ఐసీ) డివిజనల్ కార్యాలయంలో జరిగిన 67వ వార్షికోత్సవంలో ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. తొలుత ఎల్ఐసీ సీనియర్ డివిజనల్ మేనేజర్ బి.ప్రసాద్ రావుతో కలిసి సోమశేఖర్ ఎల్ఐసీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి సోమశేఖర్ మాట్లాడుతూ జీవిత బీమా సంస్థ 30 కోట్ల మంది పాలసీదారులతో, 45 లక్షల కోట్ల ఆస్తులతో భారతదేశంలో నెంబర్ వన్ బీమా సంస్థగా వెలుగొందుతోందన్నారు. ప్రపంచంలోనే అత్యంత నమ్మకమైన బీమా సంస్థగా ఎల్ఐసీ పలు అవార్డులు గెలుచుకుందని ప్రశంసించారు. సీనియర్ డివిజనల్ మేనేజర్ ప్రసాద్‌రావు మాట్లాడుతూ నాణ్యమైన, సత్వర సేవలందించేందుకు జీవిత బీమా సంస్థ ముందుచూపుతో కూడిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుందన్నారు. మారుతున్న పాలసీదారుల అభిరుచుల మేరకు పలు నూతన పాలసీలను జీవిత బీమా సంస్థ అందుబాటులోకి తెస్తుందన్నారు. ముఖ్య అతిథి సోమశేఖర్‌తో కలిసి బీమా వారోత్సవాలను జ్యోతి వెలిగించి ప్రారంభించారు. మార్కెటింగ్ మేనేజర్ వెంకట కళ్యాణ్, పర్సనల్ మేనేజర్ బీఎస్ఎన్ మూర్తి, ఇతర మేనేజర్లు సుందర్‌రావు, యానాది శెట్టి, శ్రీనివాస్, కృష్ణ, డీఎస్‌వీ సూర్యనారాయణ, ఉద్యోగుల సంఘాల నాయకులు, ప్రసాద్, సత్యనారాయణ, పి.సతీష్, కోదండరామ్, జి.రాంబాబు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛను

వైఎస్సార్ సీపీ రూరల్ కోఆర్డినేటర్ నాగేశ్వర్



కడియం మండల పరిషత్ కార్యాలయంలో పింఛన్‌ను పంపిణీ చేస్తున్న నాగేశ్వర్

రాజమహేంద్రవరం రూరల్/కడియం: అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన అందించడమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం లక్ష్యమని ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ సీపీ రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అన్నారు. శుక్రవారం కడియం, రూరల్ మండల పరిషత్ కార్యాలయాల్లో నూతనంగా మంజూరైన పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలు ఎంపీడీవోలు కె.రత్నకుమారి, డి.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న చందన నాగేశ్వర్ మాట్లాడుతూ కడియం మండలంలో 645 మందికి, రూరల్ మండలంలో 497మంది కొత్త పింఛన్లు మంజూరయ్యాన్నారు. రెండురోజుల్లో మరికొన్ని పింఛన్లు మంజూరు అవుతాయని చందన నాగేశ్వర్ తెలిపారు. వివిధ కారణాల వలన నిలిచిపోయిన పింఛన్లను పునరుద్ధరించడంతో పాటు, అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు సిఫార్సు చేసిన వ్యక్తులకే పింఛన్లు అందేవని, ఇప్పుడు కులమతాలు, పార్టీలకు అతీతంగా పింఛన్లు అందిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని చందన కోరారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి గిరిజాల వీర్రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి తాడాల చక్రవర్తి, జిల్లా కార్యదర్శి తాటికొండ విష్ణు, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పెయ్యల రాజేష్, మండల విద్యాశాఖాధికారి వి.లజపతిరాయ్, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

అందరి కోసం నా మట్టి నా దేశం

బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు



నా మట్టి నా దేశం ప్రతిజ్ఞ చేస్తున్న సోము వీర్రాజు

రాజమహేంద్రవరం సిటీ: ఏక్ భారత్.. శ్రేష్ఠ భారత్ అనే విశ్వాసంతో అందరితో కలిసి అందరి కోసం పనిచేయాలనే భావనతో ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు అమృతోత్సవాల్లో భాగంగా మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు పేర్కొన్నారు. ప్రధాని మోదీ ఢిల్లీలో స్వాతంత్ర్య సమరయోధుల పేరిట ఏర్పాటు చేస్తున్న ఉద్యానవనానికి ప్రతి ఇంటికి వెళ్లి కలశంలో మట్టిని సేకరించే కార్యక్రమం శుక్రవారం నగరంలోని తిలక్ రోడ్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ పట్టణాలతో పాటుగా గ్రామీణ భారతానికి సమున్నత గౌరవం ఇస్తూ అన్ని ప్రాంతాల నుంచి మట్టిని సేకరించే కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రతి పట్టణ, గ్రామ పరిధిలో ఒక స్థూపాన్ని నెలకొల్పి అక్కడి స్వాతంత్ర్య సమరయోధుల వివరాలు అందులో ఏర్పాటు చేస్తామన్నారు. భవిష్యత్ తరాల వారికి స్వాతంత్ర్య సమరయోధుల పట్ల గౌరవాన్ని పెంపొందించి వారి స్ఫూర్తిని యువతలో నింపడం ప్రధాని దూరదృష్టికి నిదర్శమన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు, కురగంటి సతీష్, డాక్టర్ అనురాధ, కాలెపు సత్యసాయిరామ్, అడబాల రామకృష్ణ పాల్గొన్నారు.

డెంగీ, టైఫాయిడ్‌పై అవగాహన

రాజమహేంద్రవరం రూరల్: కమ్యూనిటీ పారామెడిక్స్ – ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) రాజమహేంద్రవరం శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం హుకుంపేట గోదావరి రుచులు కాన్ఫరెన్స్ హాల్‌లో మండల అధ్యక్షుడు రహమాన్‌ఖాన్ అధ్యక్షతన వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు జరిగింది. సదస్సులో శ్రీ సాయిరామా హాస్పిటల్ అధినేత డాక్టర్ డాక్టర్ రావూరి రాజశేఖర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సీజనల్‌గా వచ్చే డెంగీ, టైఫాయిడ్ జ్వరాలకు ఏవిధమైన ప్రాథమిక వైద్యం అందించాలో తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో అందించే ప్రథమ చికిత్సల గురించి వివరించారు. డాక్టర్ ఎం.భానుమతి మాట్లాడుతూ గర్భకోశ వ్యాధులపై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు, జిల్లా కో కన్వీనర్ బళ్ళా శ్రీనివాసరావు, మండల కార్యదర్శి మట్టా రమేష్, కోశాధికారి యు.ప్రసాద్‌బాబు, సహాయ కార్యదర్శి సుంకర శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కేవీఎస్ సత్యనారాయణరెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి ఎ.సురేష్‌బాబు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి, డాక్టర్ భానుమతిని సభ్యులు సత్కరించారు.